## హత్య కేసులో 8మందికి

# జీవిత ఖైదు

- తీర్పు వెలువరించిన ఒంగోలు ఏడవ అడిషనల్
- డిస్టిస్ అండ్ సెషన్స్ జడ్జి టి.రాజవెంకటాద్రి



**బాపట్ల - నవభూమి:** హత్యకేసులో 8 మందికి జీవిత ఖైదు విదిస్తూ ఒంగోలు ఏడవ అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి టి.రాజవెంకటాద్రి తీర్పు వెలవరించారు. వివరాల్లో కెళితే బాపట్ల జిల్లాలోని జే.పంగులూరు మండలం రామకూరు గ్రామంకు చెందిన బూరగా రఘుపతి రాజు ఏసుదయమ్మ కుమారుడు రత్నం బాబు ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ అదే గ్రామానికి చెందిన షేక్ కరిష్మాతో ప్రేమ వ్యవహారం నడిపించారు. ఇది ఇష్టం లేని అమ్మాయి తరుపు పెద్దలు ఎన్నోసార్లు నచ్చచెప్పిన వినలేదు. 2015 మార్చి నెలలో కరిష్మా తల్లిదండ్రులు ప్రేమ వ్యవహారం ఇంకా కొనసాగుతుందని కోపగించుకొని ఆమెను ఇంటి నుండి పంపించి వెయ్యడంతో రత్నంబాబు వాళ్ళ అమ్మను ఒప్పించుకొని కరిష్మాని తన ఇంట్లోనే ఉంచి మైనారిటీ తీరిన తర్వాత పెళ్లి చేసుకుందామని భావించాడు. 15 రోజుల తర్వాత కరిష్మా మూడో మామ నజీరు నాలుగో మామ మున్నీర్ భాషా అతడి స్నేహితుడు అన్వర్ భాషాలు రత్నం బాబు ఇంటికి వెళ్లి జరిగిన విషయాలు వదిలేయండి మీ పెళ్లి చేయడానికి మేము అందరం ఒప్పుకున్నాం, అని మాయమాటలు చెప్పి వాళ్ళింట్లోనే మద్యం తాగారు. 2015 ఏప్రిల్ నెలలో మున్నీర్ భాషా, అన్వర్ భాషాలు రత్నం బాబు ఇంటికి వెళ్ళి రేపు ఉదయం 8 గంటలకు జేపంగులూరు మసీదులో వివాహం నిశ్చయించాము దాని నిమిత్తం వలపర్లలో బట్టలు కొనుక్కొస్తామని చెప్పి సుమారు సాయంత్రం 4:30 గంటల సమయంలో రత్నంబాబుని రామకూరు ఉత్తరం వైపు పొలాలలోకి తీసుకు వెళ్ళి కత్తులతో పొడిచి హత్య చేస్తారు. మరుసటి రోజు ఉదయం 7 గంటలకు గ్రామ ప్రజలు రామకూరు రోడ్డుకు ఉత్తరం వైపున పొలాల్లో బూరగ రత్నం బాబు శరీరమంతా కత్తిపోట్లతో, రక్తపుమడుగులో చనిపోయి ఉండడంతో ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి మార్టూరు ఎస్.ఐ హత్య కేసు నమోదు చెయ్యగా అప్పటి చీరాల డిఎస్పీ సి.జయరామరాజు కేసు దర్యాప్తు నిర్వహించి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాగ్మూలం ఆధారంగా, నేరస్థలాన్ని పరిశీలించి సేకరించిన భౌతిక సాక్షాదారాలను విశ్లేషించి హత్యకు కారకులైన 9 మంది ముద్దాయిలు నేరం చేసినట్లు నిరూపించి అరెస్ట్ చేశారు. అనంతరం నిపుణుల నివేదికను జతచేసి సంబంధిత కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.ఒంగోలు 7వ అడిషనల్ డిస్టిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ లో కేసు విచారణకు రాగ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు పర్యవేక్షణలో మార్టూరు సీఐ శేషగిరిరావు ఒంగోలు జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఏ.శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుల్ ఏ.కిరణ్లా లు సాక్షులు సరైన రీతిలో, నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫిధు ఇచ్చి, సరైన సమయంలో కోర్టుకు హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంత కుమారి కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించగా, ఒంగోలు ఏడవ అడిషనల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి టి.రాజా వెంకటాద్రి నిందితులు షేక్ మున్నీర్ భాషా, షేక్ అన్వర్ భాషా , షేక్ నజీర్ , షేక్ కరిముల్లా , షేక్ బాజీ బుడే , షేక్ సద్దాం హుస్సేన్ , షేక్ షకీల, పటాన్ మౌలాలి లకు జీవిత ఖైదు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులకు శిక్షపడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి పోలిస్ అధికారులను, సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన మార్టూరు సీఐ శేషగిరిరావు, కోర్టు లైజన్ ఆఫీసర్ ఏ. శ్రీనివాసులు , మార్టూరు కోర్టు పిసి ఏ కిరణ్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంత కుమారిలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు. నేరం చేసిన వారికి న్యాస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందని, ఇటువంటి తీర్పులు వెలువడినప్పుడు నేరస్థులలో భయం అనేది ఏర్పడుతుందన్నారు.



## అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్



నవభూమి
జిల్లా అనుబంధం
19 ఫిబ్రవరి,2025 బుధవారం | పేజీలు:11
www.epaper.navabhoomi.in


# ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట

- చదువుతోనే మహిళలకు తగిన గౌరవం
- మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా మీకు అండగా ఉంటా
- మహిళలకు భద్రత ,భరోసా అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం ఫిబ్రవరి 18 నవభూమి** ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రత్నా అధ్యక్షతన మహిళలకు భద్రత ,భరోసా పై మంగళవారం ప్రభుత్వ బాలికలు, మహిళలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.ఈ అవగాహన సదస్సు కు జిల్లా ఎస్పీ రత్నా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డిఎం హెచ్ఓ ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి ,సర్పంచ్ మంగ్లి బాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,ప్రజల భద్రతకు సత్య సాయి జిల్లా పోలీసులు చేపట్టిన మంచి కార్యక్రమాలు ఎంతో అభినందినీయమని కొనియాడారు.మహిళల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఆడబిడ్డల కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకు గా అండగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మగ,అడ పిల్లలు అనే భావన కలగకుండా ఇద్దరు సమానమే అనే విధంగా పెంచాలని కోరారు. ఆడపిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు భవిష్యత్ లో చదివే తగిన ఆస్తి అని అన్నారు. జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం పోలీస్ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యవ్వనం దశలో ఉన్న విద్యార్థులు గంజాయి , మత్తు కు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి అధిరోహించాలని కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. యువతీ యువకులు సెల్ ఫోన్ ప్రపంచంలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ,ఆస్తి లో సమాన హక్కు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావుకి మహిళలంతా రుణపడి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో యువతీ యువకులు మంచి మార్గంలో పయనించి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. నేటి యుగంలో సెల్ వాడకం వల్ల ఎక్కువ యువతీ యువకులు జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. వీటి వల్ల మనిషి జీవిత మనుగడకు ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. సైబర్ నేరాలకు గంజాయి మత్తు మద్యం వంటి వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చెడుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు చిన్న నాటి నుంచే అలవాటు చేసుకోవాలని కోరారు. చదువుకొనే విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని లక్ష్యంతో ఎన్నో ప్రయోసాలకు గురై చదివిస్తే వారి కన్న కలలను నిష్ప్రయోజనం కాకుండా నిజం చేయాలని కోరారు. అనంతరం అక్కడ అలరించిన కలజాతర ,విద్యార్థుల కళా ప్రదర్శన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే మాజీ మంత్రిని గ్రామస్తులు సన్మానించి సత్కరించారు. అవగాహన సదస్సులో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటో లు బహుకరించి సన్మానించారు.అనంతరం మహిళలు విద్యార్థుల తో కలసి జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే ,మాజీ మంత్రి,అధికారులు ,మహిళలు సహప%శీ%క్తి భోజనం చేశారు.



## దెందులూరులో "అంతర్జాతీయ ఆస్పర్గర్స్ డే"



**దెందులూరు ఫిబ్రవరి 18** అంతర్జాతీయ అస్పర్గర్‌డే సందర్భంగా అవగాహనా సదస్సు ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ %ఐ% టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు మంగళవారం అంతర్జాతీయ ఆస్పర్గర్స్ డే సందర్భంగా అవగాహనా సదస్సు దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో మొదటగా దెందులూరు హాస్పిటల్ సుపెండెంట్ డా. బంక సుందర్ బాబు మాట్లాడుతూ, ఆస్పెర్గర్స్ సిండ్రోమ్ అనేది ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఈ వైకల్యం కలిగిన వారు ప్రపంచాన్ని ఎలా , చూస్తారో మరియు అర్థం చేసుకుంటారో ప్రభావితం చేసే అభివృద్ధి వైకల్యం. ఆస్పెర్గర్ సిండ్రోమ్ యొక్క కొన్ని లక్షణాలు:సామాజిక పరస్పర చర్యలు మరియు సామాజిక భాషతో ఇబ్బంది భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం లేదా ఇతరుల కంటే తక్కువ ముఖ కవళికలు కలిగి ఉండటం సంజ్ఞలు, బాడీ లాంగ్వేజ్ మరియు ముఖ కవళికలు వంటి అశాబ్దిక సంభాషణను ఉపయోగించడం లేదా అర్థం చేసుకోవడం లేదు స్నేహం చేయడంలో లేదా నిర్వహించడంలో సవాళ్లు ఎదురుకొంటారని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కో ఆర్డినేటర్ డి.శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వార దివ్యాంగులకు అవసరమైన ఫిజియో తెరఫి, స్పీచ్ తెరఫి, ఆడియోలజి, కృత్రిమ అవయవాలు, మొదలగు సేవలు అందించడం జరుగుతుంది దివ్యాంగులు ఈ సేవలను ఉపయోగించుకో వల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అతివలకు అండగా

# సఖి వన్ స్టాప్ సెంటర్

- బాధిత మహిళల రక్షణ సమస్యల పరిష్కారం కోసం సఖి సెంటర్ ఏర్పాటు
- టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సాయం పొందండి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల - నవభూమి :** అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్ ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సోమవారం సందర్శించారు. లైంగిక వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, అక్రమ సంబంధాలు, ఈవ్ టీజింగ్, బెదిరింపులు, మహిళల అక్రమ రవాణా, సోషల్ వెబ్‌సైట్ల ద్వారా జరిపే నేరాలు, మాదకద్రవ్యాలకులోన్కై హింసించడం, ఇంటి నుంచి గెంటేయడం, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా 181కు కాల్ చేయవచ్చుననని ఎస్పీ తెలిపారు. పిర్యాదు తీవ్రతను బట్టి సఖీ కేంద్రంలో సోషల్ కౌన్సెలర్, లీగల్ కౌన్సెలర్లు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరం అయితే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివల సమస్యల సత్వర పరిష్కారానికి, రక్షణ కల్పించేందుకు 2024 సెప్టెంబర్ నెలలో బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇందులో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారన్నారు. మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. మహిళల ఒంటరిగా ఉండి ఆశ్రయం కావలసి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే తక్షణం సఖి వన్ స్టాప్ సెంటర్‌లో ఆశ్రయం కల్పిస్తారన్నారు. గరిష్టంగా 5 రోజుల వరకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 32 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు లోపు ఆపైబడిన వారు ఎవరైనా సంప్రదించవచ్చునన్నారు. వారికి ఐదు రోజులు పాటు ఆశ్రయం కల్పించడంతోపాటు భోజనం ఇతర వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందు ఏర్పాటు చేసిన గదులు, వంటగది, కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ చెకప్ రూమ్, స్టాఫ్ రూమ్‌లను ఎస్పీ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయం కోసం వచ్చిన బాధిత మహిళల సమస్యలు పరిష్కరిస్తున్న విధానం గురించి సిబ్బందిని ప్రశ్నించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిస్కారం కోసం సఖి వన్ స్టాప్ సెంటర్ ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సహృదయభావనతో వ్యవహరిస్తూ బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషారాణి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు తొలగింపు . . నేడు కొనసాగింపు . . !

**కాశి నాయన ఫిబ్రవరి 18 ( నవభూమి)** కాశి నాయన మండలం నరసాపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పరిధిలో గతంలో గొంటువారిపల్లి , ఉప్పలూరు , బ్యాంకు మిత్ర లుగా విధులను సక్రమంగా నిర్వహించకుండా వెలుగు కార్యాలయంలో ఆనిమెటర్ (వివో) లుగా నిర్వహిస్తూ పలు రకాల ఆరోపణలు రావటంతో అప్పటి బ్యాంకు మేనేజర్ సత్య నారాయణ గొంటు వారిపల్లి , గంగణపల్లి బ్యాంకు మిత్ర లను ఇద్దరినీ తొలగించడం జరిగింది. తొలిగించిన 5 నెలలోపే గొంటువారి పల్లి గ్రామానికి గతంలో పని చేసిన బ్యాంకు మిత్ర హుసేనయ్యను కుమారుడిని నియమించుకోగలిగారు. బ్యాంకు అధికారుల అండ పుష్కలంగా ఉన్నాయి అని చెప్పడానికి మరొక ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. స్థానికేతురునికి బ్యాంకు మితగా నియమించిన బ్యాంకు మేనేజర్ : వరి కుంట్ల గ్రామానికి బ్యాంకు మిత్రగా విధులను నిర్వహిస్తున్న వ్యక్తి తన వ్యక్తిగత కారణాలతో విధులకు రాజీ నామను చెయ్యడం జరిగింది . రాజీనామా తో ఖాళీ గా ఉన్న బ్యాంకు మిత్ర (పోస్ట్ ) ను నియామకం తిరిగి అదే గ్రామానికి చెందిన లేదా ఆ బ్యాంకు మిత్ర పరిధిలో ఉన్న గ్రామాలు వరి కుంట్ల , నాయునిపల్లి , ఆకుల నారాయణ పల్లి , గ్రామాల వారితోనే నియమించిల్సింగా బ్యాంకు ఉన్నత అధికారుల ఆదేశాలు . కానీ అవిన్ని ఏమి పట్టనట్లుగా బ్యాంకు మేనేజర్ గతంలో ఉప్పులూరు బ్యాంకు మిత్ర గా , వరి కుంట్ల (వివో) ఆని మెటర్ గా విధులను నిర్వహిస్తు పలు రకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్నయ్య అనే వ్యక్తికి తిరిగి వరికుంట్ల కు బ్యాంకు మిత్ర నియమించడం పట్ల ఆయ గ్రామాల ప్రజలు , స్థానికులు, వీరికి స్థానికులు ఎవరు వీరికి కనపడలేదా అని చర్చించుకుంటున్నారు .: పెట్టుబడి సహాయం కోసం బ్యాంకు అధికారుల చుట్టూ రైతులు నిత్యం వస్తుంటారు :పట్టా దారు పాసుపుస్తకాలు తాకట్టు పెట్టిన సకాలములో బ్యాంకు అధికారులు రైతులకు క్రాప్ లోన్ ను ఇవ్వకుండా కాళ్ళు అరిగేలా బ్యాంకు అధికారుల చుట్టూ తిప్పించుకుంటున్నారు .: బ్యాంకు మిత్ర బ్యాంకుకి - వారధి ఉండాలి : బ్యాంకు మిత్ర బ్యాంకుకి ఖాతా దారులకు వారధి ఉండాలి . ముఖ్యంగా బ్యాంకు మిత్ర గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు బ్యాంకు సేవలు , సులభంగా వారి ప్రాంతానికి వెళ్ళి లావాదేవీలను చెయ్యాల్సి ఉన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను బ్యాంకుకి ఖాతాదారులు వెళ్ళకుండానే ఖాతాదారుల ఇంటికి వెళ్ళి లావాదేవీలను , క్రాప్ లోన్ , గోల్డ్ లోన్ , విద్య రుణాలు , పొదుపు సంఘాల రుణాలను , బ్యాంకులో కొత్తవి ఖాతాలను తెరిపించడం , బ్యాంకు పాసుపుస్తకాలకు ఫోన్ నెంబర్ లింక్ , ఆధార్ కార్డు లింక్ , ఈ కే వై సి తదితర అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. గతంలో సచివాలయం లో వాలంటర్ ఎలా ఉన్నారో అలాగే బ్యాంకు మిత్ర కూడా విధులను నిర్వహించాల్సి ఉంటుంది. కానీ కొంత మంది బ్యాంకు మిత్ర లు వాళ్ళకు కేటాయించిన గ్రామాలకు వెళ్లకుండా ఎప్పుడో అమావాస్య , పుణ్యమికి లేదా బ్యాంకు ఉన్నత అధికారులు గ్రామములో మీటింగ్ లకు స్థానికులకు అందుబాటులో ఉంటారు. అనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. మిగతా రోజుల్లో బ్యాంకులోనే మకం వేసి అక్కడే లావాదేవీలను చేస్తున్నారు.: నరసాపురం శాఖ పరిధిలో సుమారు సుమారు 20 గ్రాములు ఉన్నాయి. శాఖ పరిధిలో 5 మంది బ్యాంకు మిత్ర లు గా విధులను నిర్వహిస్తున్నారు. ఒక బ్యాంకు మిత్ర పరిధిలో సుమారు 3 లేదా , 4 గ్రామలలో విధులను నిర్వహించాల్సి ఉన్నది . కానీ కొంత మంది బ్యాంకు మిత్రలు అప్పలూరు స్థానికంగా ఉండి పనిచేయాల్సిన చప్పరపు బాల సత్యనారాయణ , నరసాపురంలో పని చేస్తా ఉన్నారు. అలాగే రాంపాడులో పని చెయ్యాల్సిన గొంట్ల జయలక్ష్మి నరసాపురం లో పని చేస్తున్నారు. వీరు ఇరువురు స్థానికులు కాదు వాళ్ళది స్థానికం నరసాపురం , వరికుంట్ల లో పని చేస్తా ఉన్న చిన్నయ్య స్థానికం కాదు అతనిది గంగనపల్లి గ్రామము , ఇంక మిగిలిన ఇద్దరు గొంటు వారిపాల్లి , పెండ్లి మర్రి లలో పని చేస్తున్న స్థానికంగా ఉంటు లావా దేవిలను చేస్తున్నారు. గతంలో గ్రామ సచివాలయంలో పని చేస్తున్న వాలంటర్ లు పని చేస్తున్న కొంత మంది నిరోద్యుగులు చాలా మంది ఖాలిగా ఉంటున్నారు. అలాంటి వారికి అవకాశం బ్యాంకు అధికారులు అవకాశం కల్పిస్తే బాగా ఉంటుందని , అలాంటి వారు లేకపొయ్యిన గ్రామంలో చాలా మంది ఖాలీగా నిరుద్యోగులు ఉన్నారు. అలాంటి వారికి అవకాశం కల్పిస్తే ఒక కుటుంబం మొత్తం దాని మీద ఆధారపడి జీవించవచ్చు. కానీ ఇటు వెలుగు కార్యాలయంలో (వివో) లుగాను అటు బ్యాంకులో బ్యాంకు మిత్ర గాను ఒక వ్యక్తి రెండు విధులను నిర్వహిస్తున్నారు. ఒకటికే లేదు కానీ రెండు విధులను పని చేసుకోండి మేము ఉన్నాము మీ వెనుకల అనే అని బ్యాంకు అధికారులె బాహటకంగా చెప్పుతున్నారు .ఇప్పటికైనా జిల్లా బ్యాంకు ఉన్నత అధికారులు స్పందించి స్థానికంగా ఉన్నటువంటి వారికి అవకాశం అవసరం ఎంతైనా ఉందన్నారు.:వివరణ : కాశి నాయన మండలంలోని నరసాపురం బ్యాంకు శాఖ మేనేజర్ ను న్యూస్ లైన్ వివరణ కోరగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ వరి కుంట్ల గ్రామానికి బ్యాంకు మిత్ర ను ఈమధ్యకాలంలో ఒక వారం రోజులు అయ్యింది నియమించింది. అతనిని 3 నెలలు మాత్రమే విధులలోకి తీసుకున్నాము. ఆ ప్రాంతంలో చాల మంది ఖాతాదారులకు చెందిన క్రాప్ లోన్ , బర్రెలు లోన్ , పొదుపు లోన్ నిలిచిపోయినవి అవి పూర్తి అవుతానే తిరిగి అతనిని విధుల నుంచి తొలగిస్తాను అని పేర్కొన్నారు.



# అనారోగ్యంతో దెందులూరు మాజీ జడ్పిటిసి పత్తిపాటి సుశీల మృతి

## పార్థివ దేహాన్ని సందర్శించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు ఫిబ్రవరి 18** తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు. దెందులూరు మాజీ జడ్పిటిసి కొవ్వలి గ్రామ ముద్దుబిడ్డ పత్తిపాటి సుశీల (70) అనారోగ్యంతో కొవ్వలిలోని ఆమె నివాసంలో మృతి చెందారు. ఆమెకు భర్త ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. సుశీల పార్థివ దేహాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్. మిల్లు బాబు. నియోజకవర్గ తెలుగు యువత



అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. ఉషా పిక్చర్స్ అధినేత వడ్లపట్ల వెంకట బాలకృష్ణ రావు. గోదావరి కాల్వ డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కసుకుర్తి రామకృష్ణ.మాజీ సర్పంచ్ బూసి రత్నాంజలి. సర్పంచ్ పీ కన్నాపురం సర్పంచ్ దాసరి సుబ్బలక్ష్మి. హైదరాబాద్ సర్పంచ్ మానుబోలు రాజు.తో పలువురు ప్రముఖులు సుశీల పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలనేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. పలు గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీపీ జడ్పిటిసి టిడిపి జనసేన భాజపా పలు పార్టీలకు చెందిన ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు

# దెందులూరులో ఆధార్ ప్రత్యేక పరిశీలించిన జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి శారద

**దెందులూరు ఫిబ్రవరి 18** అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని దానికోసం ప్రభుత్వం ఆధార్ ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని ఏలూరు జిల్లా శ్రీ సిస్ సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ పిడి శారద అన్నారు. మంగళవారం మండలంలోని దెందులూరు ఎస్ఎంఎస్ నగర్ లో ఉన్న గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపును జిల్లా పిడి శారద పరిశీలించారు. సమంత గ్రామాల్లో ప్రతి ఒక్కరూ 0 నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలందర ఆధార్ కార్డులు తీయించుకోవాలని ఆమె సూచించారు. దీనికోసం సంబంధిత అంగన్వాడి కేంద్ర పరిధిలోని టీచర్లు పిల్లల తల్లులకు అవగాహన కల్పించాలని తెలిపారు



## జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా

# అంగన్వాడీ టీచర్లకు శిక్షణ

- పాల్గొన్న జిల్లా స్త్రీశిశుసంక్షేమశాఖ ప్రాజెక్ట్ పిడి శారద.సిడిపిఓ విజయలక్ష్మి ఏసిడిపిఓ సునీల్ రాజశేఖర్
- అంగన్వాడి టీచర్లకు బోధన పద్ధతులపై శిక్షణ



**దెందులూరు ఫిబ్రవరి 18** ప్రభుత్వం (స్త్రీ శిశు సంక్షేమ శాఖ)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో కి వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు చిన్నారి పిల్లలను ఆకర్షించే విధంగా హాజరు శాతాన్ని అంగన్వాడి కేంద్రాల్లో పెంచే విధంగా అంగన్వాడి టీచర్లు తప్పకుండా కృషి చేయాలని ఏలూరు జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ పీడి శారద అన్నారు. మంగళవారం దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం పెదపాడు ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఏ సి డి పి ఓ సునీల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా పిడి శారద మంగళవారం దెందులూరు శ్రీ గారపాటి అమరావతి దేవి ఉన్నత పాఠశాలలోని శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు అంగనవాడి సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ. సోమవరపుపాడు సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం. కొవ్వలి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవిలు శిక్షణ కార్యక్రమంలో సిఆర్పిలు పీఆర్పీల ద్వారా అంగన్వాడీ టీచర్లకు కేంద్రాలను ఏ విధంగా నిర్వహించాలి అంగన్వాడీ కొచ్చే చిన్నారులు పిల్లలను ఏ విధంగా ఆకర్షించే విధంగా బోధన చేయాలనే దానిపై శిక్షణ తరగతులు







నిర్వహించి సూచనలు సలహాలు అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకులు రంగమ్మ. నాగలక్ష్మి. సుజాత. లక్ష్మి తోపాటు పలువు టీచర్లు పాల్గొన్నారు

# నందమూరి తారకరత్నను ఎప్పటికీ మరువలేం

- టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక కొండ

**దెందులూరు ఫిబ్రవరి 18** సినిమా పరంగానే కాకుండా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి తారకరత్న ఎంతో చేశారని తారకరత్నలేని లోటు చాలా బాధ కలుగుతుందని దెందులూరు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ అన్నారు తారకరత్న వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ నాయకులు. కార్యకర్తలు జనసేన భాజపా నాయకులతో కలిసి దెందులూరు మండలంలోని గాలాయగూడెం పంచాయతీ నాగుల దేవునిపాడు అక్కిరెడ్డిగూడెం ప్రాంతాల్లో నందమూరి తారకరత్న వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు నందమూరి తారకరత్నను తెలుగుదేశం పార్టీ శ్రేణులుగా.. నందమూరి అభిమానులుగా ఎప్పటికీ మరువలేమని టీడీపీ నాయకులు అన్నారు. తారకరత్న 2వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. తారకరత్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఆయన మరణించి రెండేళ్లైనా ఆయన జ్ఞాపకాల్ని మరవలేకపోతున్నామన్నారు. ఓ వైపు సినిమాల్లో రాణిస్తూనే.. ఇంకోవైపు పార్టీకి సేవలందించారన్నారు. ఒకసారి 9సినిమాలకు సైన్ చేసి రికార్డ్ సృష్టించారన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో ఆయన నిలబడ్డారన్నారు. కేవలం నటుడు, టీడీపీ నాయకుడిగానే కాకుండా ఒక మంచి మనస్తత్వం ఉన్న మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎప్పుడు ఎవరు కలిసినా ఎంతో ఆప్యాయంగా పలుకరించేవారన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడానికి ఆయన శ్రమించారన్నారు. అయితే




ఇలా అనుకోకుండా మరణించడం నేటికీ మరువలేకున్నామన్నారు. ఆయన ఇప్పుడు బ్రతికి ఉంటే కచ్చితంగా ఎంతో సంతోషించేవారన్నారు. తారకరత్నను తెలుగు ప్రజలు, ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ఎప్పటికీ మరువలేరన్నారు. తారకరత్న కుటుంబానికి తామంతా అండగా ఉంటామని అన్నారు

# కుటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయం లాంచనమే

**అమలాపురం (నవభూమి)** అమలాపురంరూరల్ మండలం జనుపల్లి గ్రామపంచాయతీలో ఈనెల 27 జరగనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర%శ్% గారిని మొదట ప్రాముఖ్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ లను కలసి ఓటు ప్రాధాన్యతను వివరిస్తున్న టిడిపి పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు వాకపల్లి వెంకన్న నాయుడు అమలాపురం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు 6 వార్డు మెంబర్ కర్రీ లక్ష్మి దుర్గ ముంగండ సుధాకర్ గడ్డం త్రిమూర్తులు బొలిశెట్టి చిన్న కర్రీ ఏసు నక్క తులసి అంబేద్కర్ పాల్గొన్నారు



# టిడిపి కూటమి ప్రభుత్వంలో మారిన రోడ్ల పరిస్థితి

**చింతమనేని ప్రభాకర్ ప్రణాళికతోను సూపర్‌గా మారిన రోడ్లు**

**వైసీపీ ప్రభుత్వంలో అధ్వానంగా రోడ్లు టిడిపి ప్రభుత్వంలో హైవే మాదిరి నూతన రోడ్లు**





**దెందులూరు ఫిబ్రవరి 18** గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం రోడ్లను తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన చిత్తుచిత్తుగా ఓడిపోయింది. అయితే నూతనంగా వచ్చిన టిడిపి. జనసేన. భాజపా కూటమి ప్రభుత్వం దెబ్బతిన్న రోడ్లు గుంతలను పూడ్చేందుకు మొదటి విడతలో రోడ్ల నిర్మాణం చేపట్టింది. దీనిలో భాగంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కాస్త ప్రణాళిక వ్యూహంతో ముందుకు వెళ్లడంతో గ్రామంలో రోడ్లు మరింత చక్కటి రోడ్డులో తయారయ్యాయి. మండలంలోని సానిగూడెం నుండి గంగన్నగూడెం వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో బురదలతో మట్టితో అధ్వానంగా గత వైసిపి ప్రభుత్వం లో ఉండగా టిడిపి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే గుంతల రోడ్డులను తారు రోడ్డుగా మార్చి దానికి తోడు నిర్మాణం చేసే సమయంలో స్థానిక టిడిపి కూటమి నాయకులను దగ్గరుండి నాణ్యతతో పనులు వేగం జరిగేలా పరివేక్షణ చేస్తూ రోడ్లు త్వరగా పూర్తయ్యేల చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా గంగన్నగూడెం సానిగూడెం రోడ్డు గతం మాదిరికి భిన్నంగా చక్కటి జాతీయ రహదారి మాదిరిగా  వేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# త్రివేణి సంగమంలో పుణ్యసానం ఆచరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,ఫిబ్రవరి 18,(నవభూమి)::**ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో భారతదేశ ధార్మిక తేజస్సు  ప్రతిబింబిస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.త్రివేణి సంగమం వద్ద జరుగుతున్న "మహా కుంభమేళా"లో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం కుమారుడు అర్జున్ రెడ్డితో కలిసి ఆమె పుణ్యస్నానం ఆచరించారు.ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజానీకం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సర్వేశ్వరుడ్ని ప్రార్ధించారు.వైషమ్యాలు వీడి ప్రజలు శాంతి సౌఖ్యాలతో వుండాలని కోరారు.






# ప్రత్యేక భారీ డిస్కౌంట్లతో స్పేర్ పార్ట్స్

- ఏలూరు ఆశ్రమం ఎదురుగా ఏ బ్లాక్‌లో రాము ఆటోమొబైల్స్ అండ్ స్పేర్ పార్ట్స్ షాప్
- అన్నివేళలా  జెసిబి. ప్రోక్లైన్లు ఈఎక్స్ 200 ఇఎక్స్100 సరఫరా
- నాణ్యతకు. నమ్మకానికి తక్కువ ధరకు రాము ఆటోమొబైల్స్ స్పేర్ పార్ట్స్ షాపును సందర్శించండి






**దెందులూరు ఫిబ్రవరి 18** టెక్నాలజీ కి అనుగుణంగా అన్ని రకాల మిషనరీ సామాగ్రి స్పేర్ పార్టు ఇంజన్ ఆయిల్ అన్ని రకాల ప్రోక్లైన్లు జెసిబి మిషన్లను నాణ్యమైన సరసమైన తక్కువ ధరకే అన్నివేళలా అందిస్తూ ట్రాక్టర్. లారీ .ఆటో. అన్ని రకాల టూ వీలర్ సామాగ్రిని అతి తక్కువ ధరకే రాము ఆటోమొబైల్స్ స్పేర్ పార్ట్స్ షాపు ద్వారా అందిస్తున్నామని రాము ఆటోమొబైల్స్ అండ్ స్పేర్ పార్ట్స్ మరియు జెసిబి ప్రోక్లైన్ సరఫరా సంస్థల అధినేత బొల్లె రాము తెలిపారు. దెందులూరు మండలం దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ఆశ్రమం ఆసుపత్రి ఎదురుగా ఏ బ్లాక్ యూనియన్ కాంప్లెక్స్ లో షాప్ నెంబర్ 28లో అన్ని రకాల వాహనాలు సంబంధించి ఆటోమొబైల్స్ సామాగ్రి స్పేర్ పార్ట్స్ మిషనరీ సామాగ్రి హైడ్రాలిక్ సిస్టమ్స్. సామాగ్రి అన్ని రకాల ఆయిల్ గ్రీజులు మిషనరీకి సంబంధించిన అన్ని సామాగ్రి ఒకే చోట మెకానికలకు అవసరమైన రేంచుల కిట్టులు సైతం తమ వద్ద నాణ్యమైనవి అత్యంత ఖరీదైనవి తక్కువ ధరకే అందించడం జరుగుతుందని అవసరమైన వారు తన షాపును సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని రాము ఆటోమొబైల్స్ అధినేత బొల్లి రాము తెలిపారు

## పదవి విరమణ రమేష్ బాబుకు

# ఎమ్మెల్యే ఆనందరావు సత్కారం





**అమలాపురం (నవభూమి)** విశాఖ స్టీల్ ప్లాంట్లో 42 సంవత్సరాలు పనిచేసి ఎ.జి.ఎమ్ గా పదవి విరమణ చేసిన శ్రీ పొలమూరి రమేష్ బాబు అమలాపురం మండలం సాకుర్రు గ్రామంలో ఎల్.ఐ.సి మాజీ చీఫ్ మేనేజర్ పి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిధిగా శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గారు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆనందరావు మాట్లాడుతూ చాలా మంది ఉద్యోగస్థులు పట్టణాలకే పరిమితమైపోతున్న తరుణంలో స్వగ్రామంలో ఈ కార్యక్రమం చేస్కుంటునందుకు రమేష్ బాబు గారిని అభినందించారు. స్టీల్ ప్లాంట్ లో ప్రారంభం నుండి సివిల్ ఇంజనీర్ గా చేసిన రమేష్ బాబు అదృష్టమంతులని 42 సంవత్సరాలు పాటు సుదీర్ఘకాలం పనిచేసే, పై అధికారుల మన్నలను పొందిన రమేష్ బాబు అభినందనలు అన్ని, అంబేద్కర్ ఆశయాల కోసం పాటుపడిన దళిత రత్న పొలమూరి బాలకృష్ణ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు భారతి దంపతులను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చేటి చంద్రమౌళి, మాజీ ఎమ్.పి.పి బొర్రా ఈశ్వరరావు, పొలమూరి నీనా పద్మజ ధర్మపాల్, మాజీ జెడ్.పి.టి.సి అధికారి జయ వెంకటలక్ష్మి బాబ్జి, మాజీ లిడ్ కాప్ డైరెక్టర్ మోకాటి నాగేశ్వరరావు, కెనరా బ్యాంక్ మాజీ చీఫ్ మేనేజర్ ఎమ్.వినాయక రావు, ఎల్ఐసి మేనేజర్ ఎం బాబ్జి, ఎంపీటీసీ పొలమూరి బాలకృష్ణ, కుమారుడు రాకేష్ బాబు, భావన సంతోష్ సన్మానించారు.

# గోపన్న పాలెం గ్రామంలో ప్రజలకు వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**దెందులూరు.ఫ్రిబవరి 18** ప్రజలు వైరస్ ద్వారా వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధ చేయరాదని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు స్థానిక గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మసీదు పాడు గ్రామంలో ప్రజలకు వైరస్ లు ద్వారా వచ్చే వ్యాధులు పట్ల అవగాహన కల్పిస్తూ డెంగ్యూ జ్వరము చికెన్ గున్యా జ్వరము, బర్డ్ ఫ్లూ వైరస్, వైరస్, హెచ్ ఐ వి, కోవిడ్ వైరస్, స్వైన్ ఫ్లూ వైరస్, ఇన్ఫ్లుంజ వైరస్ మొదలగు మన మీద దాడి చేసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్త ఉండాలని అశ్రద్ధ చేయకుండా వైద్యులను వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు అనంతరం %×ఋజ /ఎ×ం% మొబైల్ వాహనాన్ని సందర్శించి హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేస్తారని ఈ వాహనం ప్రతి గ్రామాన్ని నిర్దేశించిన తేదీలలో వస్తుంది కాబట్టి ప్రజలు, అనుమానిత వ్యక్తులు పరీక్షించుకొని ప్రశాంత జీవితం గడపాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త పద్మ హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు,ఇర్ఫాన్, మొబైల్ %×ఋజ% కౌన్సిలర్ సురేష్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ హనుమంతు %ఎ×ం /సూ×ణూ% సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## అందరికి చదువే ముఖ్యం

**వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె**

**చిన్నారులకు అభినందించి మెమోంటో బహుకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర**



**అనంతపురం ఫిబ్రవరి 18 నవభూమి** విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు సూచించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి మనిషికి చదువు ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల్లో నెలకొన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు.విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఈ పాఠశాల నుంచి విద్యార్థులు అందించిన సహాయార్థం ఎనలేనిదని ఈ సందర్భంగా చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు. ఇలా చిన్న వయసులోనే చిన్నారులు తమ వంతు సహాయాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులను అభినందించి వారికి మెమొంట్లను బహుకరించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షాకీర అబ్దుల్లా మండల టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మండల పట్టణ కన్వీనర్ వలిటి శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయినీలు రమణి ,దిల్షాన్ ,శ్రీదేవి ,సాయిలీల ,చందన ,షాజహాన్, డ్యాన్స్ మాస్టర్ కామేష్ తదితరులు పాల్గొన్నారు

## అమెరికాకు చెందిన డాక్టర్ త్వరిత చికిత్స కేంద్రం సందర్శన

**అనంత పురం ఫిబ్రవరి 18 నవభూమి** జిల్లా త్వరిత చికిత్స కేంద్రంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా అమెరికాకు చెందిన క్యూర్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ ట్రైనర్ ప్రముఖ కే టి వి.వైద్య నిపుణులు బ్రూస్ స్మిత్ సందర్శించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి, సర్వజన వైద్యశాల ఆర్థో విభాగాధిపతులు, డి ఈ ఐ సి మేనేజర్ రజిత , సిబ్బంది, అనంతపురం క్యూర్ ఇండియా సిబ్బంది కలిసి సాదరముగా ఆహ్వానించారు. తదుపరి చిన్నారుల తల్లిదండ్రులకు వంకర పాదాలపై అవగాహన కల్పి%శీ%చడంతో పాటు సిబ్బందికి మెరుగైన సూచనలు ఇచ్చారు . తదుపరి డి ఈ ఐ సి లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకుని సిబ్బందిని అభినందించారు. 2018 సంవత్సరం నుండి ఇప్పటి వరకు క్యూర్ ఇండియా సంస్థ ద్వార వంకర పాదాలు గల 78 మంది పిల్లలకి డి.బి స్ప్లింట్స్ ఉచితంగా ఇచ్చారు. అనంతరం ఆర్థో విభాగానికి వెళ్లి అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, పీజీ విద్యార్థులకు క్యాస్టింగ్ వేయడంలో కొత్త మెలుకువలు నేర్పిస్తూ వంకర పాదాలు గల పిల్లలకు ఆయనే స్వయంగా పి.ఓ.పి వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ సతీష్ డాక్టర్ గౌస్, డాక్టర్ స్వాంతన, మరియు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం అధికారి డాక్టర్. జి. నారాయణస్వామి, డి ఈ ఐ సి మేనేజర్ డి. రజిత ఆధ్వర్యంలో డాక్టర్ బ్రూస్ స్మిత్ కి సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో క్యూర్ ఇండియా సిబ్బంది శ్రీమతి మైన, కరుణ, మరియు డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు.



### బ్యాంకర్లకు ప్రతి 3 నెలలకు కేటాయించిన

# లక్ష్యాలను 100% పూర్తి చేయాలి

- ◆ లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు
- ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ◆ రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి
- ◆ అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం, ఫిబ్రవరి 18 నవభూమి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి , ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డి.పి.ఆర్.సి భవనంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో అనంతపురం ఎంపి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణమంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలన్నారు. లక్ష్యసాధనలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రస్తుతం సాధించిన లక్ష్యాలతో పాటు రానున్న మూడు నెలల్లో సాధించాల్సిన లక్ష్యాలకు సంబంధించి కూడా వివరాలను నివేదికలో పొందుపరచాలని ఎల్ డి ఎం కు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 34 బ్యాంకులకు సంబంధించి 290 బ్రాంచీలు కలిగి ఉందన్నారు. 51 గ్రామాల్లో ఆర్ ఓ ప్లాంట్ల కోసం బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి అవి ఏర్పాటయ్యేలా చూడాలని ఎల్డిఎం నుఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత,స్వయం ఉపాధి శిక్షణలో పాల్గొంటున్నవారికి శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నాటికి 39.34 శాతం మాత్రమే రుణాలు ఇవ్వడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు వెనుకబడుతున్న బ్యాంకర్లతో నిత్యం సమీక్ష నిర్వహించాలని ఎల్డీఎం, జిల్లా అధికారులను ఆదేశించారు. విద్యా రుణాలకు సంబంధించి యూకో బ్యాంక్ 109 మందికి రుణాలకు గాను కేవలం ముగ్గురికి మాత్రమే అందించారని, ఈ రుణాలను పొందేందుకు ఒక ప్రత్యేక క్యాంపైను ఏర్పాటు చేసి వంద శాతం విద్యారుణాలను అందించాలని ఆదేశించారు.వివిధ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ లను క్లెయిమ్ చేసుకునేందుకుగాను సంబంధిత శాఖలకు సంబంధించిన అధికృత అధికారి యొక్క వివరాలు తనకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. అర్హత గల పశుసంవర్ధక , మత్స్య శాఖలకు చెందిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేసేందుకు చర్యలుతీసుకోవాలని,ఇందుకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఎల్జీఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. వివిధ పథకాలకు చెందిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న వారికి నోటీసులను జారీ చేస్తున్నామని రాబోయే సమావేశంలో వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించకపోతే సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు లేఖల ద్వారా బ్యాంకర్ల యొక్క పనితీరు బాగోలేదని తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ బ్యాంకర్లకు హెచ్చరించారు.రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జిల్లాలోని రైతుల శ్రేయస్సు కోసం బ్యాంకుల పని చేయాలని, వారికి విరివిగా పంట రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. సామాజిక బాధ్యత క్రింద జిల్లాలోని 51 గ్రామాల్లో ఒక మినరల్ ప్లాంట్ చొప్పున ఏర్పాటు చేయాలని జిల్లాలోని బ్యాంకర్లను కోరడం జరిగిందని, ఇందుకు ప్రతి బ్యాంకర్ ముందుకు వచ్చి ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల కోసం ఒక మినీ బస్సును కూడా అందించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు.ఈ సమావేశంలో ఎల్.డి.ఎం నర్సింగ్ రావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీధర్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి,వివిధ బ్యాంక్ సీఈఓలు, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల పెంపకంలో మెలకువలు పాటించాలి

- ◆ నరసాపురం పశువైద్య అధికారి డా ,సి రామారావు

**కాశి నాయన ఫిబ్రవరి 18 (నవభూమి)** లేగ దూడల పెంపకంలో మెలకువలు పాటించాలి అని నరసాపురం పశు వైద్య అధికారి డా , సి రామారావు తెలిపారు. మంగళవారం రెడ్డికొట్టల గ్రామములో నిర్వహించిన లేగ దూడల ప్రదర్శనలో వారు మాట్లాడుతూ లేగ దూడలను 3 రకాలుగా విభజించారని వాటిలో 3 నెలల వరకు అవుల నుంచి పాలు ఇవ్వచ్చినని 3 నెలల తరువాత దూడలకు పీడు వేయలన్నారు. అలాగే 6 నెలల నుంచి సంవత్సరం వయస్సులో వివిధ టికలను వేయించవచ్చున్నారు . రాష్ట్రీయ గోకుల్ మిషన్ , ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ , ఆధ్వర్యంలో జాతీయ కృతిమ గర్భ ధారణ వృద్ధి సంస్థ నేతృత్వంలో పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమములో 76 కృతిమ గర్భ ధారణ ద్వారా పుట్టిన దూడలను 52 మంది పాడి రైతులు ప్రదర్శించారు. మొదటి ,రెండవ , మూడవ ,బహుమతులను దూడ యజమానులకు అందజేశారు. అదే విధముగా ఈ కార్యక్రమములో పాల్గొన్న మిగత పాడి రైతులకు కూడా ప్రోత్సహక బహుమతులను అందజేశారు. పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు , గర్భకోశ వ్యాధులు , గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమములో నరసాపురం పశు వైద్య అధికారి డా, సి రామారావు , టేకూరుపేట పశు వైద్య అధికారి డా, బి శివ శ్రీనివాసుల రెడ్డి , డి ఎల్ డి ఏ కార్యలపు పశు వై ద్య అధికారి డా , బి శివరామి రెడ్డి , గోపాల మిత్రాలు, ఇతర సచివాలయం పశు సంవర్ధక సహాయకులు , ఇతర మండల పరిధిలో ఉండే పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





**నెల్లూరు,ఫిబ్రవరి 18,(నవభూమి):** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కలివెలపాలెం, మాదరాజు గూడూరు గ్రామాలలో 55 లక్షల రూపాయల వ్యయంతో సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపనలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. స్థానిక నాయకులతో కలిసి సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అంతా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తాను శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కావాలి,చెప్పిన గడువులోపు కాంట్రాక్టర్ తప్పని సరిగా పనులు పూర్తి చేయాలన్నారు.కలివెలపాలెం, మాదరాజు గూడూరు గ్రామాలలో మరికొన్ని ప్రధానమైన సమస్యలను గుర్తించి, గ్రామాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కలివెలపాలెం,మాదరాజు గూడూరు గ్రామ టీడీపీ,బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌పిఐ పార్టీలో నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నెల్లూరు,ఫిబ్రవరి 18,(నవభూమి)::** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఆర్ పి ఐ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మాబు తెలియజేశారు.ఆర్ పి ఐ పార్టీ నెల్లూరు జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టపు రంగారావు,జిల్లా ఉపాధ్యక్షులుగా నేనావత్ రవి నాయక్,కే ప్రసన్న కుమార్,బత్తల మధు, మహదేవా,డిఎస్ ఆర్ సుబ్బారావు,కట్ట పోలయ్య, ఎస్.కె నౌషాద్,జిల్లా కార్యదర్శులుగా గంటాజాన్ కిరణ్,వజ్జా సుధాకర్,ఒజిలి భాస్కర్,దాసరి రత్నం,ఎస్ కే నాగూర్,కార్యనిర్వహణ కార్యదర్శిగా నంబూరు గణేష్, జిల్లా అధికార ప్రతినిధులుగా ఐబిటి షేక్ షావుల్ హమీద్, మల్లికార్జున్ గౌడ్,ప్రచార కార్యదర్శిలుగా ఉప్పల మాలకొండయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులుగా భీమతాటి ఏడుకొండలు,ఎస్డి తాజుద్దీన్,కె చిరంజీవి,లీగల్ సెల్ జిల్లా ఇంచార్జ్ గా అడ్వకేట్ వెంకయ్య,నెల్లూరు జిల్లా మీడియా ఇంచార్జ్ గా బెల్లంకొండ ధనుంజయ,పార్టీ నెల్లూరు నగర అధ్యక్షులుగా వల్లూరు ధనుంజయ,నగర ప్రధాన కార్యదర్శిగా ఎస్ కె నసీర్,అనుబంధ సంఘాలు ఆర్ వై ఎఫ్ ఐ యూత్ జిల్లా అధ్యక్షులుగా ముసలి జయరాజ్,ఆర్ వై ఎఫ్ ఐ జిల్లా ప్రధాన




కార్యదర్శిగా ప్రశాంత్,ఆర్ వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శిగా పుష్ప రాజ్,ఆర్ ఎస్ ఎఫ్ ఐ స్టూడెంట్ జిల్లా అధ్యక్షులుగా డక్క చిరంజీవి లను పార్టీలో నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆరికొండ సురేష్,కోవూరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనే చిన్నకాశీగా ప్రసిద్ధిచెందిన అతిపురాతనమైనది

# చల్లచింతలపూడి శివాలయం

- ◆ 600 ఏళ్ల కిందట వేంగీరాజులు శివాలయాన్ని నిర్మించారని స్వయంభుగా
- ◆ శివుడు ఇక్కడ పాదం మోపాడని పురాణ కథనం
- ◆ చిన్న కాశీ.. చల్లచింతలపూడి శివాలయం
- ◆ ఒంగినట్టు వున్న వందేళ్ల నాటి మండపం



**దెందులూరు, ఫిబ్రవరి 18 :** జిల్లాలోనే అత్యంత పురాతనమైన ప్రాచీనమైన ఘన చరిత్ర కలిగిన చిన్న కాశీగా ప్రసిద్ధిచెందిన అతిపురాతనమైన దెందులూరు మండలం చల్లచింతలపూడి గ్రామంలో ఉన్న అతి పురాతనమైన శివాలయం. 600 ఏళ్ల కిందట వేంగీరాజులు శివాలయాన్ని నిర్మించారని స్వయంభుగా శివుడు ఇక్కడ పాదం మోపాడని పురాణ క?థనం. పంచాయత క్షేత్రంగా మేధా దక్షిణామూర్తి ఇక్కడ ఉండేవాడని పెద్దలు చెబుతున్నారు. చల్ల చింతలపూడి గ్రామంలో రైతులు. గ్రామస్తులు ఎక్కువమంది వ్యవసాయం, పశువులు ఎక్కువగా ఉండి పెరుగు, పాలు పుష్కలంగా ఉండడంతో తెల్లవారుజామున నుంచే గ్రామంలో మజ్జిగా(చల్ల) చేయడం ప్రారంభించేవారని ఆ శబ్దాన్ని భరించలేని శివుడు కృష్ణా, పశ్చిమ జిల్లాలోని విజయరాయి సరిహద్దులోని బలివే గ్రామంలో బలివే రామస్వామిగా అక్కడకు వెళ్లారని పెద్దలు చరిత్రకారులు చెబుతారు. వెళ్లే సమయంలో శివాలయ మండపం పడిపోతుండగా శివుడిని భక్తులు. గ్రామస్తులు అప్పటి తరం పెద్దలు కొంతమంది శివయ్య కాపాడవయ్యా అంటూ వేడుకోగా పడిపోతున్న మండపం ఆగిపొమ్మని శివుడు ఆజ్ఞాపించడంతో పడిపోకుండా నిలిచిందని స్థానిక పెద్దలు చెబుతున్నారు. కాశీకి వెళ్లలేనివారు ఇక్కడ చల్ల చింతలపూడి గ్రామంలోని శ్రీ మేధా దక్షిణామూర్తిని దర్శిస్తే కాశీలో శివుడుని దర్శించినట్లేనని భక్తుల నమ్మిక. ఇక్కడ శివరాత్రిని గ్రామస్థులు అత్యంత కనుల





పండుగ వైభవంగా నిర్వహిస్తారు. ఐదురోజులపాటు శివాలయ ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను ప్రారంభించింది

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

◆ **మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆర్డిఓ,అధికారులు**

**నెల్లూరు,ఫిబ్రవరి 18,(నవభూమి)::**ఈ నెల 26న మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా నెల్లూరు మూలాపేట లోని భువనేశ్వరి సమేత శ్రీ మూలాస్థానేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నెల్లూరు ఆర్ డి ఓ ఎన్ ఎస్ అనూష సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం మూలపేట శివాలయ ఆవరణలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి మార్చి 5వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి దర్భంగా భక్తులు విశేషంగా హాజరవుతారని అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ముఖ్యంగా మున్సిపల్ శాఖ వారు శివాలయ పరిసర ప్రాంతాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచి బ్లీచింగ్,మంచినీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు,సైడ్ కాలువలను శుభ్రపరచుట తదితర పనులు చేయాలన్నారు. కోనేరు ను శుభ్రపరచడంతో పాటు ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా శానిటేషన్ సిబ్బందిని మూడు షిఫ్టుల్లో ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా పోలీస్ శాఖ వారు బందోబస్తు ఏర్పాటుతోపాటు రథోత్సవం రోజున ప్రత్యేక రోప్ పార్టీని ఏర్పాటు చేయాలని సూచించారు.క్రౌడ్ మేనేజ్మెంట్ ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా రథోత్సవం జరిగే అన్ని ప్రాంతాల్లో గుంతలు లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ప్రాథమిక చికిత్సకు అవసరమైన అన్ని మందులతో పాటు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆర్ డి ఓ, ఇతర అధికారులతొ కలసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డి.ఎస్.పి సింధు ప్రియ దేవాదాయ సహాయ కమిషనర్ జనార్దన్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి, ఇంకా విద్యుత్,ఆర్ అండ్ బి,ఫైర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**కుకునూరులో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

**ములిసెట్టి నాగు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం**

**పేరబత్తుల రాజశేఖర్ అభ్యర్థిత్వాన్ని ఎమ్మెల్సీ**





**కుక్కునూరు (నవభూమి)** విలేకరి ఫిబ్రవరి 18:-ఈరోజు కుక్కునూరు మండల కుటమీ నాయకుల ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాల ఉమ్మడి అభ్యర్థి శ్రీ పేరతుల రాజశేఖర్ అభ్యర్థిత్వాన్ని ఎమ్మెల్సీ ఓటర్లకు తెలియజేయడం జరిగింది. ముందుగా కూటమి నాయకులు కుక్కునూరుమండలం,దాచారం పంచాయతీ పరిధిలోని బెస్తగూడెం, నెమలిపేట, రాయకుంట గ్రామాలలో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్లకు కలిసి కూటమి అభివృద్ధి గురించి తెలియజేయడం జరిగింది.అనంతరం కుక్కునూరులోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నటువంటి ఎమ్మెల్సీ ఓటర్లతో అవగాహన కల్పించి,విద్యావంతులు నిరుద్యోగ సమస్యను విధానసభలో గల ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని కుటమి నాయకులూ తెలియచేయడం జరిగింది. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటర్లను ఉద్దేశించి జనసేన పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ మాట్లాడుతూ గత ఏడు నెలలలో చేసిన అభివృద్ధిని చూసి ప్రస్తుతం జరుగుతున్నటువంటి ప్రభుత్వ విధానాన్ని చూసి మొదటి ప్రాధాన్యత ఓటును పేరబత్తుల రాజశేఖర్ గారికి ఇవ్వాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, టీడీపీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, కుచ్చర్లపాటి రమణ రాజు ,బొల్లు కృష్ణా, కోటి, పులిశ్రీను , ఇలాసాగరపు రాంబాబు, వెంకటముత్యం,సురేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ ఉపాధ్యక్షులు మొదుంపరపు వెంకన్న బాబు, తాండ్ర రవి ప్రసాద్ ,నూకల వినోద్, మేడిపల్లి వీరబాబు, జగదీష్,నరేంద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు : ఎరిక్షన్ బాబు

త్రిపురాంతకం పట్టణంలోని . బాల త్రిపురసుందరి దేవి అమ్మవారి సన్నిధిలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై నిర్వహించిన 2వ సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి ఉత్సవ గోడ పత్రికను ఎరిక్షన్ బాబు ఆవిష్కరించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కోరారు... అనంతరం స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, దేవాలయ కమిటీ పాల్గొన్నారు



# డిజిటల్ వ్యవస్థతో అవినీతిని అరికట్టవచ్చు

◆ **అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**




**అనంతపురం ఫిబ్రవరి 18 నవభూమి** అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని పసుపుల కన్వెషన్ హాలు నందు మంగళవారం అనంతపురము నగరపాలక సంస్థ కమీషనరు బి. బాలస్వామి అధ్యక్షతన నక్షా కార్యాక్ర మము ప్రారంభికులుగా పార్లమెంట్ సభ్యులైన అంబికా లక్ష్మీనారాయణ , ముఖ్య అథితులుగా అహుడా చైర్పర్సన్ టి.సి వరుణ్, మేయర్ వసీం సలీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య , అనంతపురం నగర పాలక సంస్థకు సంబంధించిన టౌన్ప్లానింగ్ సిబ్బంది, 'ఇంజనీరింగ్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, వార్డు అడ్మిన్ (స్టేటి 'వ్ సెక్రటరీలు, వార్డు అమినీటిస్ సెక్రటరీలు మరియు వార్డు రెవెన్యూ సెక్రటరీలతో నక్షా ప్రారంబోత్సవము కార్య క్రమము నిర్వహించడం జరిగినది. ఈ సర్వేను దశల వారీగా మూడు దశలలో పూర్తి చేయవలసి ఉంటుందని 'ప్రతి దశను పూర్తి చేయగలిగితే ఒక్కో దశలో 30 కోట్లు ఇన్సెంటివ్, కేంద్ర ప్రభుత్వము నుండి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాములో బాగంగా బాలస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ఎంపిక కాబడిన 10 అర్బన్ లోకల్ బాడీస్ లలో అనంతపురము నగరపాలక సంస్థ ఒకటి కావడం విశేషం అని తెలుపుతూ. నక్షా కార్యక్రమము పట్టణ భూ రికార్డుల కోసం సమగ్రమైన మరియు ఖచ్చితమైన జి.యో స్పేషియల్ డేటా బేస్ ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని ,పట్టణ భూ రికార్డుల సృష్టి, నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి భూ వనరులు శాఖ డిజిటల్ ల్యాండ్ రికార్డ్సు ఆధునికారణ కార్యక్రమము క్రింద నక్షా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మరియు దీని యొక్క ప్రయోజనాలను , వాటి యొక్క ఉద్దేశాలను. ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడం జరిగినది.ఈ కార్యాక్రమ ప్రారంభికులు అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ మెరుగైన పారదర్శకత అందు బాటులో ఉండే డిజిటల్ వ్యవస్థ అవినీతిని అరికడుతుందని, మోసాలను నిరోదించవచ్చు మరియు పట్టణ ం భూ నిర్వాణపై ప్రజల నమ్మకాన్ని మెరుగు పరుస్తుందని తెలియజేస్తూ ఈ గవర్నెనెస్ కార్యక్రమాలు డిజిటిల్ 'సర్వీస్ డెలవరీ , విధాన రూప కల్పనకు మద్దతూ ఇవ్వగలదని తెలియజేసారు మరియు విదేశి పెట్టుబడులు ప్రవేటు రంగం భాగస్వామ్యం, స్మార్ట్సిటి ప్రాజెక్టులో సహాయం చేస్తూందనియు, ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయగల్గితే కేంద్ర ప్రభుత్వం అందించే 90 కోట్ల నిధులను సద్వినియోగం చేసుకొని అనంతపురము పట్టణ మును అభివృద్ధి పరుచుకోవచ్చని తెలియజేసారు. మరియు ముఖ్య అథితులైన అహుడా చైర్పర్సన్, మేయర్ , డిప్యూటి మేయర్ , నక్షా ప్రారంబోత్సవము సందర్భంగా మాట్లాడుతూ నక్షా యొక్క ప్రయోజ నాలను తెలియజేస్తూ పట్టణ వృద్ధి మరియు ఆర్థిక అభివృద్దిని మెరుగు పరుస్తుందని తెలియజేస్తూ ఈ కార్యక్రమము 'లో పాల్గోన్న నాలుగు శాఖల కార్యదర్శులకు సూచనలు ఇస్తూ సదరు నక్షా కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో , యుద్ధప్రాతికపతిన పూర్తి చేయవలసినదిగా ఆదేశించారని తెలియజేడమైనది. ఈ కార్యక్రమంలో నక్షా పోస్టర్లను గౌరవ పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ విడుదల చేసారని తెలియజేయడమైనది.

# జర్నలిస్టుల అభివృద్ధి కృషి

◆ **బద్వేల్ తెలుగు దేశం పార్టీ సమన్వయ కర్త రితీష్ రెడ్డి**



**కాశినాయన ఫిబ్రవరి 18 (నవభూమి)**బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కి నావంతుగా కృషి చేస్తున్నట్లు తెలుగు దేశం పార్టీబద్వేలునియోజ కవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంబద్వేలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎరసాల కృష్ణారెడ్డి, బి.కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, రామమోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలస పాడు, బి.కోడూరు మండలాలకు చెందిన దాదాపు 30 మంది పాత్రికే యులు రితీష్ రెడ్డి ని కలిశారు. ఈసందర్భంగా వారు పది సంవత్స రాలుగా ఇంటి స్థలాల కోసం ధర కాస్తులు చేసుకుంటున్నామని, ఏఒక్కరు మాకు స్థలాలు ఇవ్వలేద ని తమరు మా విన్నపాన్ని మన్నించి ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అందుకు రితీష్ రెడ్డి సానుకూలంగా స్పందించి జ ర్నలి స్టుల నిత్యం ప్రజా సమస్యలపై జీత భత్యాలు లేక పోరాటం చేస్తూ అగమ్యగోచరంగా జీవనం సాగిస్తు న్న విషయాన్ని నా పాదయాత్రలో గుర్తించామన్నారు .అప్పుడే చెప్పా ను తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వస్తే వారి సంక్షేమ అభివృద్ధి కి కృషి చేస్తామని చెప్పానని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ,ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. నాలుగు మండలాల పాత్రికేయులు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉండాలని వారి శ్రమకు తగిన ఫలి తం త్వరలోనే నా వంతు కృషిచేసి వారికి తగు న్యాయం చేకూరుస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. అందరి వినతిపత్రాలు తీసుకుని ఆర్డీఓ, తహశీల్దార్ల కు పంపి వారి ద్వారా పంపిణీ కి కృషి చేస్తామన్నారు. ఇంటిస్థలాలు ఇచ్చి కాలనీ నిర్మిస్తే ఆకాలనీకి శ్రీ బిజీవేముల వీరారెడ్డి జర్నలిస్టు కాలనీగా ఏర్పా టు చేస్తామని పాత్రికేయులు చెప్పగా త్వరలో మీ కళలను సాకరం చేసి చూపుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోపోరుమా మిళ్ల , కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ని ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం

**కౌతాళం, ఫిబ్రవరి18(నవభూమి న్యూస్):**కౌతాళం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో స్వయం ఉపాధి పథకాలకు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులపై ఎంపీడీఓ సుబ్బరాజు పరిశీలన జరిపారు. స్కూల్ ఇన్ స్పెక్షన్స్ టాయిలెట్స్ అప్ లోడింగ్, బయోమెట్రిక్ అటెండెన్స్ మరియు తదితర ప్రభుత్వ పథకాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిపాలనా అధికారి సత్యన్న, జూనియర్ అసిస్టెంట్ ప్రమీల, కంప్యూటర్ ఆపరేటర్ సలీం భాష, హాజరైన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ రమేష్ , హుసేని , భారతి, మణి, ధనేశ్వర్ రెడ్డి, రవీంద్రనాథ్ , శబరిష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్ ద్వారా ఉపాధి పొందాలి

### నిర్వాహకులు హెచ్. కే.ప్రకాష్

### కౌతాళంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు




**కౌతాళం, ఫిబ్రవరి18(నవభూమి న్యూస్):**కుట్టు మిషన్ ద్వారా ఉపాధి పొందాలని నిర్వాహకులు హెచ్. కే.ప్రకాష్ అన్నారు. మంగళవారం సోషల్ ఇంపాక్ట్ అలియన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ హైద్రాబాద్ వారి తరపున మహిళలకు కుట్టు యంత్ర శిక్షణ కేంద్రం కౌతాళంలో ఏర్పాటు చేయడం జరిగినదని నిర్వాహకులు హెచ్. కే.ప్రకాష్ తెలిపారు.దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ,కుల మతాలు బేధాలు లేకుండా ప్రతి ఒక్క అర్హులైన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. శిక్షణ పొందడానికి 18 సంవత్సరాల పైబడినవారు,కనీస విద్యార్హత ఐదవ తరగతి పొందినవారు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టైలరింగ్ మాస్టర్ కె.వలి సాబ్ ( సినియర్ లేడీస్ టైలర్ స్పెషలిస్ట్) సహాయకులు నరసప్ప ,యోబు ,సురేష్ బాబు, రాజు ,మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**ఎర్రగొండపాలెం. నవభూమి ఫిబ్రవరి 17** జాతీయ విద్యా విధానం అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ2020 లో భాగంగా సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ద్వారా 120 రోజుల అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జ్ఞాన జ్యోతిలో భాగంగా ఈ శిక్షణ ద్వారా 50 లక్షల మంది విద్యార్థులకు మరియు 50వేల మంది అంగన్వాడీ కార్యకర్తలు మరియు లక్షా 90 వేల మంది ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరనుంది ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాల నందు విద్యార్థులకు పునాది అభ్యసనాన్ని మెరుగుపరచడానికి పుల్లలచెరువు మండలం లోని 80 మంది అంగన్వాడి కార్యకర్తలకు ఈ శిక్షను అందించడం జరుగుతుంది. ఈ శిక్షణలో పూర్వ ప్రాథమిక విద్య మరియు సంరక్షణ తో పాటుగా పునాది అభ్యసనాన్ని విద్యార్థుల ఆసక్తులకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధిని సాధించటం ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం దీనికోసం రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల సహకారంతో ప్రదం ఫౌండేషన్ ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది మార్కాపురం డిప్యూటీ విద్యాశాఖ అధికారి అయినా బి శామ్యూల్ జాన్ శిక్షణా కార్యక్రమానికి కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమం యొక్క లక్ష్యాలను నియమ నిబంధనలను వివరించి శిక్షణార్థులు ఈ కార్యక్రమాన్ని సక్రమంగా వినియోగించుకొని మన ముందున్న విద్యార్థులను సమగ్ర అభివృద్ధిని సాధించడానికి నిర్వహించవలసిన కృత్యాల ద్వారా విద్యార్థుల్లో పెంపొందించి విద్యార్థుల యొక్క నైపుణ్యాలను సమగ్ర అభివృద్ధిని సాధించాలని తెలియజేశారు పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో చదవడం రాయడం గణిత పరిక్రియలను శ్రద్ధగా నేర్చుకునేటట్లు చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన వై శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా జ్ఞాన జ్యోతి కార్యక్రమం ఎంతో ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉందని దీనిలో భాగంగా 2030 నాటికి విద్యార్థుల పునాది అభ్యసనను సాధించాలని గణిత పరిక్రియలను చేయగలరని నిపుణభారత్ మిషన్లో భాగంగా ప్రదం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది మొత్తం ఆరు





రోజులు జరిగే శిక్షణలో భాగంగా ప్రతి అంశాన్ని వచ్చిన ప్రతి ఒక్కరు శ్రద్ధగా నేర్చుకొని పిల్లల అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ అయిన ఎన్ శివలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో ప్రతి విషయాన్ని శ్రద్ధగా తెలుసుకొని మన పిల్లలకు పునాది అభ్యసన మరియు సంఖ్యాజ్ఞానంపై కృత్యాలు నిర్వహించి విద్యార్థులలో మంచి నైపుణ్యాలను పెంపొందించగలరని ఆశిస్తున్నాను దీనిలో భాగంగా రిసోర్స్ పర్సన్ అయినా వేముల కోటేశ్వరరావు మరియు బండారు కోటేశ్వరరావు పుల్ల చెరువు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు సిఆర్పిలైన నాగేంద్రుడు హనుమాన్ నాయక్ ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది అయినా సత్యనారాయణ మరియు సుబ్బారెడ్డి పాల్గొన్నారు

### దోసపాడు దళితులు, పేదల పట్ల నిరంకుశంగా

# వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు

- పేదల భూములు పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నంలో రెవెన్యూ శాఖ అధికారులు

**దెందులూరు, ఫిబ్రవరి 18:-** దోసపాడు దళితులు పేదల పట్ల రెవెన్యూ శాఖ అధికారులు వ్యవహారంపై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ తీవ్రఅభ్యంతరం తెలిపారు. మంగళవారం నాడు మండల రెవెన్యూ శాఖ కార్యాలయం వద్ద దోసపాడు,దళితులు పేదలు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ రెవిన్యూ శాఖ అధికారులు, భూస్వాములు ఒక్కటై పేదలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు ఇచ్చిన ఆర్డర్ ను అమలు చేయకపోగా ఆర్డర్ కాపీ మూడు నెలల గడువు పూర్తి అయిన తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు భూస్వాములు ఒకటి పేదల పైన అక్రమ కేసులు, సీసీఎల్ ఏ నుంచి నోటీసులు ఇవ్వడంతో పేదల యొక్క హక్కుల్ని హరిస్తున్నారన్నారు. 9/77 చట్ట ప్రకారం అసైన్మెంట్ భూములు దళితులు, పేదలకు చెందినవి కానీ ఈ చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు, మండల రెవెన్యూ సిబ్బంది భూస్వాములు ఇచ్చే లంచాల మింగి రికార్డులను తారుమారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు ఇవే రికార్డులుగా చూపించడం సిగ్గుచేటు అన్నారు. గతంలో ఆర్డిఓ కోర్టుకెళ్ళినప్పుడు భూస్వాములకు ఈ భూములు ఎలా చెందాయని ప్రశ్నించగా అధికారులు దిక్కులు చూశారని ఎద్దేవా చేశారు. అప్పటి ఆర్డీఓ ఇచ్చిన తీర్పును అమలు చేయలేదన్నారు. పేదల భూములు కాబట్టి పేదలకు ఇవ్వాలని అప్పటి ఆర్డీవో జాయింట్ కలెక్టర్ తీర్పును అమలు చేయకపోగా దెందులూరు మండల తాసిల్దార్ భూస్వాములు ఇచ్చే లంచాలతో భూస్వాములకు కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. పేదలందరి సీసీఎల్ ఏ అమ్మన్నారని మంగళగిరిలో పిలిపించగా సీసీఎల్ఏ ఈ భూములు సమస్యను కింద స్థాయి అధికారుల పరిష్కరించాలని చెప్పడంతో మండల రెవెన్యూ అధికారులు నివ్వరపోయారని తెలిపారు. పేదలు సీసీఎల్ ఏ ను ఆశ్రయించగా మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడంతో పాటు ఇది జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ శాఖ అధికారులు సమక్షంలో ఈ సమస్య పరిష్కారం అవ్వాలి అని చెప్పడంతో పేదలందరూ మండల తాసిల్దార్ నీ అడుగగా నాకు ఈ దీనికి అలాంటి సంబంధం లేదని చేతులెత్తేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక సమస్యను పేదలు ఒక ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లినప్పుడు దీనిపై ఆర్గ్యుమెంట్ చేయొద్దని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. మండల మెజిస్ట్రేట్ అయ్యుండి కూడా పేదల భూములను భూస్వాములు కట్టబెట్టే యోజన చేయడం దుర్మార్గమన్నారు. గత కొంతకాలంగా పేదలు అసైన్మెంట్ భూములు సాగు చేయడానికి అవకాశం ఉన్న సాగు చేయకుండా రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసులను ఉసుగోలిపి దళితులు పేదలని ఇబ్బందులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు 9/77 చట్టాన్ని అమలు చేస్తారా లేదా అని ప్రశ్నించారు. చట్టాన్ని అమలు చేయాలని అధికారులే చట్టాన్ని తుంగలోకి తొక్కారని మండిపడ్డారు. రెవిన్యూ శాఖ అధికారులు అలాగే వ్యవహరిస్తే ఈనెల 28 తర్వాత జరిగే పరిణామాలకు మండల రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఫిబ్రవరి 28 లోపు ఈ సమస్య పరిష్కరిస్తే ఒకలా ఉంటుందని లేని పక్షంలో మార్చి ఒకటి నుండి ఈ భూములను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్న వాటిని సాగు చేసుకునే పంట వేసి పేదలకు అప్పచెప్పుతామని హెచ్చరించారు. ఈ పోరాటంలో ఈ ప్రాంతంలో ఉన్న దళితులు, పేదలు రైతులు, కౌలు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దోసపాడు భూ పోరాట నాయకులు పి ఆనంద్ రావు, జాన్ రాజు, నాగేంద్ర, రాజు, లాజరమని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు



## ప్రారంభమైన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



**మాడుగుల ఫిబ్రవరి 18 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంఇఓ లు దేవుడమ్మ , పాండురంగారావు లు , సి డి పి ఓ శ్రీ దేవి కోర్సు డైరెక్టర్లు గా వ్యవహరిస్తున్నారు.నూతన విద్యా విధానం లో భాగంగా ఆరు రోజులు పాటు అంగన్వాడీ కార్యకర్తలకు ఈ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ ఆరు రోజులు పాటు ప్రైమరీ విధానం లో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కల్పిస్తారు.

## మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### రైతు సంఘం నాయకుల డిమాండ్




**కౌతాళం, ఫిబ్రవరి18(నవభూమి న్యూస్):** మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేశారు. కౌతాళ%శీ% మండలంలో ఈ సంవత్సరం వర్షాలు ముందుగా రావడం వల్ల రైతులు అందరూ మిరప పంటను వేయడం జరిగిందన్నారు.కౌతాళం మండలంలో దాదాపు 8,9 వేల ఎకరాలలో మిరప పంటను వేశారని, ఎకరాకు రూ 1.50 నుంచి 2 లక్షల రూపాయల పైచిలుకు పెట్టుబడి పెట్టినారు . సేద్యము, విత్తనాలు ,ఎరువులు, పురుగుమందులు, కూలీలు తెగులు వల్ల మి రప రైతులు చాలా నష్ట పోయారని, దిగుబడి ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలకు నుంచి రావడం లేదు. ఆ మిరప కూడ ధర క్వింటాలుకు 9000 నుంచి 12 వేల రూపాయలు కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎగుమతిని రద్దు చేయడం వల్ల ధర పూర్తిగా పడిపోయిందన్నారు. రైతులను దృష్టిలో ఉంచు కొని ఎగుమతి పెంచి క్వింటాలకు 500,00 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని, రైతులు మిరప కోసం బ్యాంకులో తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, మిరపకు క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, మిరప రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న రైతు సంఘం నాయకులు ఉ లిగయ్య, హనుమంతు ,వీరేష్ ,మా భాష రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన పశు సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు



**మాడుగుల ఫిబ్రవరి 18 నవభూమి :** మండలం లోని అర్జునగిరి , తురువోలు రైతు సేవా కేంద్రాలను మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్. చిట్టి నాయుడు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న 21 వ పశు గణన వివరాలు అడిగి తెలుసుకొని , ఆ రికార్డులను పరిశీలించారు.అలాగే 21 వ పశు గణాన కార్యక్రమం లో భాగంగా ఇప్పటి వరకు ఎన్ని ఇళ్ళకు వెళ్ళి సర్వే పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాలల సంక్షేమం హక్కుల పరిరక్షణకు

# సమన్వయంతో పనిచేయాలి

**బాపట్ల - నవభూమి** బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ఆయన నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణకు జిల్లాస్థాయిలో కమిటీ నియమించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. బాలలు, మహిళల సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ నాయకత్వంలో కమిటీ పని చేస్తుందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో స్నేహపూర్వక వాతావరణం కల్పించడం, సామాజిక భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రాన్కెట్ పరిశ్రమలు, టెక్స్ టైల్స్, ఆక్వా పరిశ్రమలలో 18 సంవత్సరాలలోపు బాలలు పనిచేయరాదన్నారు. నియమించనున్న కమిటీ జిల్లాలోని అన్ని పరిశ్రమలలో తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు బాలలు బడిలోనే ఉండాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో బాలికలు పనిలో ఉండరాదన్నారు. పరిశ్రమలు అభివృద్ధికి ఎంతో అవసరమని, తద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. పరిశ్రమలతో ఉత్పాదకత మెరుగు పడుతుందన్నారు. తనిఖీల సమయంలో ఈ విషయాన్ని గుర్తించి నిబంధనలు, మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. బాలల సంరక్షణ కొరకు పనిచేస్తున్న సార్డ్స్, బచ్పన్ బచావో వంటి స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమలలో కార్మికుల ప్రాణాలు సంరక్షణ చాలా ముఖ్యమన్నారు.బాలల ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కొన్ని పరిశ్రమలలో అధికంగా శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో పనిచేసే వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా అనుబంధ పరిశ్రమలు, జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రాన్కెట్ పాలిషింగ్ యూనిట్లలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యువత అధికంగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పరిశ్రమలలో పరిశీలన, అక్కడ పని చేసే వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి వారి



వివరాలను అభా లో నమోదు చేయాలన్నారు. వారి ఆరోగ్య బీమా, జీవిత బీమా, నిబంధనలు వర్తిస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. వారి వృత్తిలో నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణలు ఇవ్వడం ఎంతో అవసరమన్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితం లభిస్తుందని వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి వెంకట శివ ప్రసాద్, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, కాలుష్య నియంత్రణ మండలి అధికారి, సార్డ్స్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుజని, బచ్పన్ బచావో మేనేజర్ తిరుపతిరావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పీఎంఈజిపి రుణాలు

# విస్తృతంగా మంజూరు చేయాలి

**బాపట్ల-నవభూమి:** నిరుపేదల జీవనోపాధి కొరకు పీఎంఈజిపి రుణాలు విస్తృతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి ఎం ఈ జి పి, పాడి గేదెలు, జీవనోపాధి రుణాల మంజూరుపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి, జీవనోపాధులు పెరుగుతాయన్నారు. ఇందుకొరకు పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే రాయితీ నగదు లబ్ధిదారులకు చేరేలా చూడాలన్నారు. పాడి గేదెల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాల ఉత్పత్తి, పశు సంపద వృద్ధికి మీ తోడ్పాటునందించాలన్నారు. గతేడాది రుణ లక్ష్యాలను చేరుకోలేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు ఉల్లంఘించరాదని ఆదేశించారు. రుణ సదుపాయం కల్పించడంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎంఈజిపి కింద ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ కింద 36 యూనిట్ల స్థాపించాలని లక్ష్యం కాగా, కేవలం 16 మాత్రమే మంజూరు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డ్ కింద 199 యూనిట్లు స్థాపించాల్సి ఉండగా, కేవలం 72 యూనిట్లు మంజూరుపై ఆరా తీశారు. పురోగతి తక్కువగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ ద్వారా రూ.6.64 కోట్ల నిధులతో 207 యూనిట్లు స్థాపించాలని లక్ష్యం కాగా, కేవలం 91 యూనిట్లు మంజూరు చేయడం ఏమిటన్నారు. లక్ష్యాలను చేరుకోలేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. 442 యూనిట్లు రూ.14.97 కోట్లతో ఏర్పాటు చేయాలని లక్ష్యాలలో కనీసం 50 శాతం పురోగతి సాధించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.6.31 కోట్లతో 179 యూనిట్లను స్థాపించడం ఏమిటని ప్రశ్నించారు. పొదుపు సంఘాలలోని మహిళల జీవనోపాధి పెంచడానికి వెలుగు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. వెలుగు సిబ్బంది సక్రమంగా పనిచేయకపోవడంతోనే లక్ష్యాలు చేరుకోవడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎంపిక ప్రక్రియ, యూనిట్ల స్థాపనలో సిబ్బంది ప్రోత్సాహకం లేకపోవడంతోనే ఔత్సాహికులు ముందుకు రావడం లేదన్నారు. పొదుపు మహిళలకు సాధారణంగా పంపిణీ చేసే బ్యాంకు రుణాల సైతం లక్ష్యాలు చేరుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు సరిగా లేకపోవడంతోనే యూనిట్ల స్థాపనలో జాప్యం జరుగుతుందన్నారు. బ్యాంకులపై సాకులు చెప్పి పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. పాల ఉత్పత్తి, పశు సంపద వృద్ధికి పాడి గేదెలు ఎంతగానో ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ చెప్పారు. అలాంటి వాటికి రుణాల మంజూరులో జాప్యం జరగడానికి వీలులేదన్నారు. 23 వేల సంఘాలకు రూ.152 కోట్ల శ్రీ నిధి రుణాలను మంజూరు చేయాలని లక్ష్యం పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 19,649 సంఘాలకు రూ.136 కోట్లు మాత్రమే రుణంగా ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పర్యవేక్షణ కొరవడంతోనే బాపట్ల జిల్లాలో మొండి బకాయిలు రూ.4.21 కోట్లు నిలిచాయన్నారు. ఒక వెయ్యి యూనిట్ల పాడి గేదెలు పంపిణీ చేయాలని లక్ష్యం కాగా, కేవలం 252 యూనిట్లు మాత్రమే మహిళలకు మంజూరు చేయడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెలుగు అధికారులు నిర్లిప్తంగా ఉండడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పది రోజులలో పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పిడి పద్మ, చేనేత జౌళి శాఖ ఏడి నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## చింతలూరులో సిఎం రమేష్ జన్మదిన వేడుకలు



**మాడుగుల ఫిబ్రవరి 18 నవభూమి** : మండలం లోని చింతలూరు గ్రామం లో మంగళవారం అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన పుట్టినరోజు సందర్భంగా చింతలూరు పంచాయితీ లోని రెండు పాఠశాలలకు అల్పాహారం అందజేయడం జరిగింది.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి , పాఠశాలలకు బ్లాక్ బోర్డు అందజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కాళింగి హరీష్ , మెలిపాక స్వామి , కాళింగి రామరాజు నాయుడు , గుడెపు చంటి , ఇల్లపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

- జొన్నవాడ,రామతీర్థం పిహెచ్ సిల వైద్య సిబ్బందిని ఆదర్శంగా తీసుకోండి
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు,ఫిబ్రవరి 18,(నవభూమి)::**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకై ప్రభుత్వం ఖర్చు చేసే కోట్లాది రూపాయలు సార్థకం కావాలంటే వైద్య సిబ్బంది సహకారం అవసరమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.కోవూరు నియోజకవర్గానికి చెందిన జొన్నవాడ,రామతీర్థం పీహెచ్ సిలకు జాతీయ స్థాయిలో ఎన్ క్యూ ఏఎస్ (నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) సర్టిఫికేషన్ సాధించిన సందర్భంగా డాక్టర్లు,వైద్య సిబ్బందిని ఆమె అభినందించారు.నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది అభినందన సభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వున్న 58 పీహెచ్ సిలకు గాను 2023 మరియు 2024 సంవత్సరాలలో వరుసగా కోవూరు నియోజకవర్గానికి చెందిన జొన్నవాడ, రామతీర్థం పిహెచ్ సిలకు జాతీయ స్థాయిలో (నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) సర్టిఫికేషన్ దక్కడం గర్వంగా వుందన్నారు.అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో వైద్య సేవలందించి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న జొన్నవాడ, రామతీర్థం పి హెచ్ సిల పనితీరును ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్కు వచ్చే పేదల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆమె డాక్టర్లకు సూచించారు. తాను కోవూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నిరంతర ఆకస్మిక తనిఖీలతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిలో మార్పు వచ్చిందన్నారు.సిఎస్ఆర్ నిధులతో ఇందుకూరుపేట 20 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. బుచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 10 లక్షలు ఎంపి నిధులు వెచ్చించి మార్చురి నిర్మిస్తున్నట్టు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రామతీర్థం, జొన్నవాడ పీహెచ్ సికి చెందిన డాక్టర్ అమరేంద్ర రెడ్డి,అహమద్ బాషాలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్లు జైళ్లలో సీసీ ఫుటేజ్‌లపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

### సుప్రీం కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్



**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 18 (నవభూమి):** రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణలో భాగంగా గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది అని సుప్రీంకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్లు, జైళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎన్ని పని చేస్తున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పని చేయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం కానీ, వాటికి మరమ్మతులు చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారని మరియు అదే విధంగా గౌరవ సుప్రీమ్ కోర్టు ధర్మాసనం ఆదేశాలానుసారం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారా? అని ప్రభుత్వాన్ని సూటిగా నిలదీసింది. అలాగే పోలీస్టేషన్లలో ఆ ప్రాంగణమంతా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారా? లేదా? అని ప్రశ్నించింది. ఈ అంశాలను పరిశీలించి రాష్ట్ర స్థాయిలో ఐటీ విభాగాన్ని చూసే ఉన్నతాధికారికి నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది.రాష్ట్రవ్యాప్తంగా1,392 పోలీస్ స్టేషన్లు ఉండగా వాటిలో 1001 స్టేషన్లలో మాత్రమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని గౌరవ హై కోర్టు జస్టిస్ కే రఘునందన్ రావు మరియు జస్టిస్ కే మహేశ్వర రావు గార్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆరా తీసింది . అదే విధంగా రాష్ట్రంలోని 81 జైళ్లలో 1,226 కెమెరాలు ఏర్పాటు చేయగా,వాటిలో 785 మాత్రమే పని చేస్తున్నాయన్న పిటిషనర్ వాదనలకు పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ సమర్పించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది . అయితే సుప్రీంకోర్టు మార్గదర్శకాల అనుసరించి, కనీసం 12 నెలల పాటు సీసీ ఫుటేజ్ భద్రపరచాలని చెప్పింది. ఫుటేజ్ బ్యాకప్ కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏదైనా వ్యవస్థ ఏర్పాటు చేశారా? అనేదాని పై వివరాలను అఫిడవిట్లో చెప్పాలని న్యాయస్థానం ఆదేశించింది మరియు ఈ కేసు తదుపరి విచారణకు మార్చి 10 వ తేదీకి వాయిదా పడిందని సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్ తెలిపారు.

### మండల సమావేశం బహిష్కరించిన

## వైసీపీ ప్రజా ప్రతినిధులు

- అధికారుల పనితీరుపై నిరసన
- నిధులు ఉన్న ప్రజల సమస్యలు తీర్చలేక పోతున్నాం
- వైసీపీ ప్రజా ప్రతినిధులపై కూటమి నాయకుల ఉక్కు పాదం అంటూ ఆవేదన
- ప్రజా ప్రతినిధుల తీర్మానాలకు విలువలేదని ఆవేదన



**ఆత్మకూరు ఫిబ్రవరి 18 నవభూమి** ప్రజా ప్రతినిధులుగా తమ విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చాలని పనులు చేసేందుకు తీర్మానాలు చేస్తే అధికారులు తీర్మానాలను తొక్కిపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి అడ్డంకి కలిగిస్తున్నారని ఏఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బోయిళ్ళ పద్మజా రెడ్డి ఎంపీటీసీలు ఆరోపించారు. ఆమె రకు ఆ మేరకు వారు మంగళవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశాన్ని అధికారుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బహిష్కరించారు. అనంతరం వారు కార్యాలయం ముందు ప్రభుత్వానికి అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తాము పార్టీలకతీతంగా పనులు చేశామని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇలాకాలో ఉన్న ఏఎస్ పేట మండలం సర్వసభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. సమావేశానికి వచ్చిన ఎంపీపీ, ఎంపీటీసీలు తాము చేసిన వివిధ పనులకు సంబంధించిన తీర్మానాలను ఎంపీడీవో ముందుకు సాగకుండా నిలుపుదల చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు విలువ లేనప్పుడు ఇలాంటి సమావేశాల వల్ల ప్రజలకు ఏమి మంచి జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. అందుకు నిరసనగా తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాప్రతినిధుల తీర్మానాలకు విలువ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో ప్రసన్న కుమారిని వివరణ కోరగా తీర్మానాలు చేసిన విషయ%శీ% వాస్తవమేనన్నారు. రెండు రోజుల్లో ప్రజా ప్రతినిధులు చేసిన తీర్మానాలను కార్యరూపంలోకి తీసుకువస్తామన్నారు.

### ఉచిత యోగ శిక్షణ తరగతులు

**కర్మన్ ఘాట్– నవభూమి ప్రతినిది:–**శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగ విద్య పది రోజుల ఉచిత యోగశిక్షణా తరగతులను కర్మన్ ఘాట్ లోటస్ ల్యాస్ పబ్లిక్ స్కూల్ నందు తేదీ 20 –2 –2025 నుంచి ఉదయం 5:30 నుండి సాయంత్రం 6:30 వరకు నిర్వహించడం జరుగుతున్నది. ఈ శిక్షణలో వ్యాయామాలు ప్రాణాయామాలు ఆసనాలు సూర్య నమస్కారాలు నేర్పించబడును 14 సంవత్సరాలు వయసు పైబడిన స్త్రీ పురుషులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సంస్థ వ్యవస్థాపకులు స్వధర్మయోగి శ్రీ యోగిశ్వర్ గురూజీ అలియాస్ శ్రీ ఇస్మాయిల్ గురూజీ తెలియజేశారు

## కీర్తన గోల్డ్ లోన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

### ముఖ్యఅతిథి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:–**మన్సూరాబాద్ డివిజన్ భాగ్ హయత్నగర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో ఏర్పాటుచేసిన కీర్తన గోల్డ్ లోన్స్ ప్రైవేట్ బ్రాంచ్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య ప్రజలు అత్యవసర పరిస్థితి లలో తమ వద్దవున్న బంగారాన్ని తాకట్టు పెట్టి తమ అవసరాలు తీర్చుకుంటారు అతి తక్కువ వడ్డీకి లోన్స్ ఇస్తున్న కీర్తన గోల్డ్ సంస్థను అభినందించారు. లిఈ కార్యక్రమంలో:లి నీలం శివ (ఏ వి పి ),క్లస్టర్ మేనేజర్ రాజేష్ కుమార్,సేల్స్ మేనేజర్ బాలకుమార్,ఎర్ర శ్రీనివాస్, శ్రీను, సృజిత్, జ్యోతి,రేవంత్, నాయకులు హయత్నగర్ డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీనివాస్,పాతూరి శ్రీధర్ గౌడ్, సాయిరాం గౌడ్, ఎల్లారెడ్డి, కదారి యాదగిరి యాదవ్, ప్రేమ్, తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### జెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమేష్ బాబు



**మేదరమెట్ల, ఫిబ్రవరి 18 (నవభూమి)** జెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లపోతు రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని మెదరమెట్లల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపి నిధులు కేటాయించటం హర్షించదగినదని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఆయన సంక్షేమ పథకాలు ఆకర్షితురాలై మహిళా నాయకురాలు బలుమూరి మాధవి సుమారు 20 కుటుంబాలతో త్వరలో తమ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నేతృత్వంలో విజయవాడలో పార్టీ కార్యాలయం నందు బిజెపి పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మహిళా నాయకురాలు మాధవి మాట్లాడుతూ బిజెపి సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి అందిస్తున్న అభివృద్ధిని చూసి తాను బిజెపిలో చేరబోతున్నట్లు చెప్పారు. మహిళల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా మహాసభలు

**హైదరాబాద్, ఫిబ్రవరి18, నవ భూమి ప్రతినిధి**–మాదిగ హక్కుల దండోరా మహాసభలు ఫిబ్రవరి 27వ 28తేదీ న నాగార్జునసాగర్ హెూటల్ హరిత విజయ్ విహార్ లో జరుగుతుందని మాదిగ హక్కుల దండోరా జాతి అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ లు విజయవంతం చేయాలని కోరారు మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమాదిగ హక్కులనుకాపాడాలని కోరారు మాదిగ రిజర్వేషన్లను 11 శాతం పెంచాలని ఆయన కోరారు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగల కులం కు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు గత 30 సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని ఆయన చెప్పారు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల 9 శాతం రిజర్వేషన్లు మాదిగ కులముకు ఇచ్చారని 11 శాతం రిజర్వేషన్ పెంచాలని ఆయన కోరారు రాష్ట్ర దండోరా రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శ్యామ్ మాదిగ, మాదిగ స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ బుర్ర శాంతి కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

## మండల కేంద్రంలో నూతన ఎస్‌బిఐ బ్యాంక్ ప్రారంభం

**చిన్నంబావి ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:**–చిన్నంబావి మండల కేంద్రంలో నూతన ఎస్ బి ఐ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. చిన్నంబావి మండల పరిధిలో గల17 గ్రామాలు ఉన్నాయి ఇన్ని రోజులు బ్యాంకు అవసరాల కొరకు జేటప్రోల్ యూనియన్ బ్యాంక్ , ఎస్ బి ఐ బ్యాంక్ లకు ప్రజలు వెళ్ళాలంటే కొల్లాపూర్, పెబ్బేరు కు వెళ్లి లావాదేవీలను చూసుకునే వారు ఇప్పుడు చిన్నంబావి మండల కేంద్రంలో నూతనంగా బ్యాంక్ బుధవారం అనగా 19-02-2025 రోజు ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ ఎస్ బి ఐ బ్యాంక్ లో నూతనఅకౌంట్లు, గోల్డ్ లోన్లు, ఫిక్స్ డిపాజిట్లు, లాకర్ సదుపాయం, సుకన్య సమృద్ధి యోజన అకౌంటు, మొదలగు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని చిన్నంబావి ఎస్బిఐ మేనేజర్ తెలిపారు.

# ఇళ్ల స్థలాల అర్జీలన్నీ పరిశీలించి పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలి



**బాపట్ల : నవభూమి** స్థలాలు కేటాయించాలని ధరఖాస్తు చేసుకున్న పేద ప్రజల అర్జీలన్నీ పరిశీలించి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో మంగళవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏటగిరి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ నివాసయోగ్యం కొరకు పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతన్నా నేటికి పూర్తిస్థాయిలో ఇంటి పట్టాలు ఇళు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి హెూదాలో ప్రకటించిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల చొప్పున ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా ఇంటి నిర్మాణ సమాగ్రి పెరిగిన ధరల దృష్టిలో ఉంచుకుని రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు కేటాయంచే ప్రదేశాల్లో వసతులు అన్నీ కల్పించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో వలసలు నివారించి గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తులకు స్పందించిన జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళిని జల్లి విల్సన్ , జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్‌కు ప్రభుత్వ యంత్రాగానికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పేదలు ఇళ్ల స్థలాలు టిడ్కో ఇళ్లు కేటాయింపులపై సీపీఐ పార్టీ చేపట్టిన కార్యక్రమం మార్చి నెల 15వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై వామపక్ష జాతీయ పార్టీల పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీ వరకు ధర్నాలు, నిరసన కార్యక్రమలు చేపట్టాలన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకికవాదం పరిరక్షణకై సామాజిక న్యాయం కొసం మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 వరకు జిల్లాలో జాతాలు, ర్యాలీలు, సెమినార్లు, బహిరంగ సమావేశాలు సభలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన జరపాలని జిల్లాలో అన్నీ రాజకీయ పార్టీలు, బీసీ, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని జల్లి విల్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గసభ్యులు బక్కా వెంకటరామకృష్ణారెడ్డి,చిరమల ప్రకాశ్‌బాబు, బత్తుల శామ్యూల్, జె.రత్నకుమారి, మేడా వెంకట్రావు, జేబీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నగర్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:**–హయత్ నగర్ డివిజన్ వినాయక నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో శ్రీ వినాయక నగర్ సీనియర్ సిటిజన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆసరా సర్కిల్ 3 హయత్ నగర్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సొసైటీ కమిటీ సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన వారికి ఘనంగా సత్కరించడం జరిగింది. హరిశంకర్, రాములు అనే ఇద్దరు కవులను సైతం ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి తమకు హామీ ఇచ్చారని తెలిపారు,కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్లెం బ్రదర్స్ కమ్యూనిటీ హాల్ను ఏసీ హాల్ గా మార్చినందుకు వారికి కృతజ్ఞత తెలియజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ సిటిజన్స్ కోసం భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు రావుల వెంకటరెడ్డి, రాజారావు, ప్రధాన కార్యదర్శి టి. కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శి పి. రామచంద్రారెడ్డి,కోశాధికారి పి. సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి కాశీం గౌడ్, రాములు ,విజయ్ చందర్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, సదానందం, నరసింహారెడ్డి ,వీరేశం, గౌరవ సలహాదారులు జగన్మోహన్రావు, మధుసూదన్ రెడ్డి, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్మాది ఉదిత్ రాజ్‌ని ఉత్తరప్రదేశ్ పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి

- కొల్లాపూర్ బీఎస్పీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య



**చిన్నంబావి ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి**చిన్నంబావి మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ భారత దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి కుమారి మాయావతి గారిని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉన్మాది ఉదిత్ రాజ్ ని తక్షణమే అరెస్టు చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా భారతదేశ బహుజన సమాజానికి బెహెన్జీ ఓ ధైర్యం ఉదిత్ రాజ్ లాంటి ఉన్మాదులను కాంగ్రెస్, బిజెపి లు పనిగట్టుకొని పెంచి పోషిస్తున్నాయి ఈ దేశంలోని అణగారిన వర్గాల మనో ధైర్యం మాయావతి కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాల మేరకే బెహెన్జీ పై ఉదిత్ రాజ్ సంఘ విద్రోహ వ్యాఖ్యలు బాబాసాహెబ్ అంబేద్కర్ పై, బహుజనవాదం పై తరచుగా ఇలాంటి ఉన్మాద చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే బహుజన్ సమాజ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం ఒక్కటే మార్గం ఈ దేశంలోని మనువాద పార్టీలు, మాయావతి ని విధానపరంగా, సిద్ధాంతపరంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఇలా దొంగ చాటుగా చిన్నా చితకా నాయకులచే విధ్వంసకర వ్యాఖ్యలు చేయిస్తున్నాయి. తద్వారా ఈ దేశంలోని బహుజన సమాజం యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనే భయంకరమైన కుట్రలు దశలవారీగా జరుగుతూన్నాయి అందులో భాగంగానే ఇటీవల నిండు పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలే రుజువు. ఉదిత్ రాజ్ అనే కాంగ్రెస్ నాయకుడు నిన్న ఒక ప్రెస్ మీట్ లో బహిరంగంగా బెహెజీ కుమారి మాయావతి ని చంపుతామని చేసిన విధ్వంసకర వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆ ఉన్మాదిని తక్షణమే అరెస్టు చేయాలని, చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల దేశవ్యాప్తంగా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం.